www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 17 నవంబర్ 2023




# విజయం వైపే నాగచైతన్య చూపు



కాసర్‌గోల్డ్ (వెబ్‌సిరీస్

... 5వ పేజీలో



చంద్రమోహన్ ప్రత్యేకతలు

... 6వ పేజీలో






150 రోజుల్లో సినిమా... 8వ పేజీలో







బాలీవుడ్ మేకర్స్ టాలీవుడ్‌కి దిగిరారా

# విజయం వైపే నాగచైతన్య చూపు


నవంబర్23న నాగచైతన్య పుట్టినరోజు

**టాలీవుడ్ యంగ్ హీరోలలో యువ సామ్రాట్ నాగచైతన్య తనదైన నటనతో దూసుకెళుతున్నారు. తండ్రి నాగార్జున, తాత ఏఎన్ఆర్ బాటలో కొనసాగుతూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు. తన తాత ఏఎన్ఆర్ పాత్రలో 'మహానటి' సినిమాలో కనిపించి అందరినీ మాయ చేశారు చై. ఈ సంవత్సరం బ్యాక్ టూ బ్యాక్ హిట్లను సాధించి మరింత పావులర్ అయ్యారు. పొగడ్తలకు పొంగిపోకుండా.. విమర్శలుకు కుంగిపోకుండా తన కెరీయర్లో ముందుకు సాగుతున్న నాగ చైతన్య వుట్టిన రోజు నవంబర్ 23 సందర్భంగా నాగ చైతన్యపై సూర్యచిత్ర ప్రత్యేక కథనం మీ కోసం..**

నాగ చైతన్య 1986 నవంబర్ 23 తేదీన జన్మించారు. అక్కినేని నాగార్జున మొదటి భార్య లక్ష్మి కుమారుడు. నాగచైతన్య అమ్మ లక్ష్మి ప్రముఖ నిర్మాత రామానాయుడు కుమార్తె. 2009లో విడుదలైన 'జోష్' సినిమాతో నాగచైతన్య తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ప్రముఖ రచయిత వాసు వర్మ 'జోష్' చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అయ్యారు. మొదటి సినిమాతోనే నాగచైతన్య ఉత్తమ నటుడిగా ఫిలిమ్ ఫేర్, నంది అవార్డులను అందుకున్నారు.

2010లో నాగచైతన్య 'ఏ మాయ చేసావె' సినిమాతో బ్లాక్ బాస్టర్ హిట్ సాధించారు. ఈ సినిమాకు గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించారు. నాగచైతన్యకు జోడిగా సమంత నటించారు. 2011లో సుకుమార్ దర్శకత్వంలో '100% లవ్' సినిమాలో నాగచైతన్య నటించారు. ఈ సినిమాలో తమన్నా హీరోయిన్గా నటించారు. 100% లవ్ చిత్రం కూడా నాగ చైతన్యకు భారీ విజయాన్ని అందించింది.

నాగచైతన్య నటించిన 'దడ', 'బెజవాడ', 'ఆటోనగర్ సూర్య', 'తడాఖ', 'దోచేయ్', 'సవ్యసాచి' చిత్రాలు అనుకున్నంత స్థాయిలో హిట్ అవ్వలేదు. చై తాతయ్య అక్కినేని నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునలో కలిసి నటించిన 'మనం' సినిమా సూపర్ డూపర్ హిట్ సాధించింది. 2014లో రిలీజ్ అయిన 'ఒక లైలా కోసం' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు చై. ఈ సినిమాతో హీరోయిన్ పూజా హెగ్డే టాలీవుడ్కి పరిచ యమైంది. 2016లో విడుద లైన మలయాళం రీమేక్ సినిమా 'ప్రేమమ్' సిని మాతో హిట్ అందు కున్నాడు నాగచైతన్య. గౌతమ్ మీనన్, చై కాంబోలో తెరకెక్కిన 'సాహసమే శ్వాసగా సాగిపో' ఓ మోస్తరు విజయం సాధిం చింది.



2017లో 'రారండోయ్ వేడుక చూద్దాం' చిత్రం నాగచైతన్యకు భారీ విజయం అందించింది. అలాగే. 2018లో విడుదల అయిన 'శైలజారెడ్డి అల్లుడు' కూడా విజయం సాధించింది. 2019 నుంచి నాగ చైతన్య సినిమాలు బాక్సాఫీస్ను షేక్ చేస్తున్నాయి. సమంతతో నటించిన 'మజిలీ', తన మేనమామ వెంకటేష్తో నటించిన 'వెంకీ మామ' సినిమాలు సక్సెస్ సాధించాయి. 2020లో నాగచైతన్య 'లవ్ స్టోరి' సినిమాలో నటించారు. ఈ సినిమాలో నాగ చైతన్యకు జోడిగా సాయిపల్లవి నటించారు.

ఏ మాయ చేసావె' సిని మాలో తనతో కలిసి నటిం చిన సమంత ప్రేమలో పడ్డారు నాగచైతన్య. వీరిద్దరు దాదావు పదేళ్ల పాటు ప్రేమలో ఉన్నారు. ఆ తరువాత పెద్దల సమక్షంలో పెళ్లి చే సుకు న్నారు. 2021లో వీరు విడాకులు తీసుకున్నారు. విడాకులు తరువాత నాగచైతన్య నటించిన 'బంగ్రారాజు' సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ సాధించింది. తన తండ్రి నాగార్జునతో కలిసి బంగ్రారాజులో నటించారు చై. ఇక ఆ తరువాత రిలీజ్ అయిన 'థ్యాంక్యూ', 'లాల్ సింగ్ చడ్డా' సినిమాలు కూడా నాగ చైతన్యకు విజయాన్ని అందించాయి. నాగచైతన్య ప్రస్తుతం తన 22 వ సినిమాను దర్శకుడు వెంకట్ ప్రభుతో నటిస్తున్నారు. ఈ సినిమాకు నాగచైతన్య22 అనే టెంపరరీ టైటిల్ను ఖరారు చేశారు. కానిస్టేబుల్ పాత్రలో చై కనిపించనున్నారు. కృతిశెట్టి హీరోయిన్గా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు అరవింద్ స్వామి విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా నాగ చైతన్యకు భారీ సక్సెస్ ఇస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

చైతూకు ముందునుంచీ మొహమాటం ఎక్కువ. ఎవరితోనూ పెద్దగా స్నేహం చేయడు. ఇండస్ట్రీలో బెస్ట్ ఫ్రెండ్ ఎవరంటే వెంటనే చెప్పే పేరు రానా దగ్గుబాటి. తను ఆన్స్క్రీన్, ఆఫ్స్క్రీన్లో కూడా స్నేహితుడే. బంధువు కావడంతో చిన్నప్పట్నుంచీ ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. రానా నాగచైతన్యని స్వీట్కిట్ అంటుంటాడు. తన మంచితనం, వ్యక్తిత్వాన్ని ఎవరైనా ఇష్టపడతారు అంటే మెచ్చుకుంటాడు. సినిమా పరిశ్రమలో కాకుండా తనకు కాలేజీ ఫ్రెండ్స్ ఇంకో ముగ్గురు ఉన్నారంటాడు నాగచైతన్య.



## ధూత డిసెంబర్ 1న

విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో నార్త్స్టార్ ఎంటర్టైన్మెంట్ ప్రై.లి బ్యానర్పై శరత్ మరార్ నిర్మించిన సిరిస్ 'ధూత'. సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్లో నాగ చైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవాని శంకర్, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్ కు డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్లు ప్రసారం కానున్నాయి.

ముంబైనవంబర్ 15, 2023భారతదేశంలో అందరూ ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఒరిజినల్ సూపర్నేచురల్ సస్పెన్స్-థ్రిల్లర్ 'ధూత' ప్రీమియర్ తేదీని ప్రకటించింది. ఈ సిరిస్ కు విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహించారు. నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్ ప్రై.లి. బ్యానర్పై శరత్ మరార్ నిర్మించారు. 'ధూత' నాగ చైతన్య అక్కినేని నటిస్తున్న తొలి వెబ్ సిరిస్. ఇందులో సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ సాగర్ పాత్రను పోషిన్నారు. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరియస్ మరణాల, అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి. ఎనిమిది ఎపిసోడ్ల సిరీస్లో పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్, ప్రాచీ దేశాయ్ కీలక పాత్రలలో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకోనున్నారు. థ్రిల్లర్ డ్రామా ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రైమ్ వీడియోలో, ప్రపంచవ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాలులో డిసెంబర్ 1న ప్రసారం కానుంది. ధూత ప్రైమ్ మెంబర్షిప్కి లేటెస్ట్ ఎడిషన్. ఇండియాలో ప్రైమ్ మెంబర్లు అన్నీ ఒకే మెంబర్షిప్లో కేవలం సంవత్సరానికి ఛ1499కి సేవింగ్, సౌలభ్యం, వినోదాన్ని పొందుతారు.

మా మొదటి లాంగ్-ఫార్మాట్ తెలుగు ఒరిజినల్ 'ధూత'తో రిజినల్ పోర్ట్ఫోలియోను విస్తృఎతం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. జాతీయ అవార్డు-విజేత దర్శకుడు విక్రమ్ కుమార్ దర్శకత్వంలో ఈ సిరిస్ సూపర్ నేచర్ల్ థ్రిల్లర్గా చివరి వరకు ప్రేక్షకులని మంత్రముగ్ధులను చేస్తుంది. నాగ చైతన్య అక్కినేని, పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్ ,ప్రాచీ దేశాయ్ అత్యుత్తమ తారాగణం ప్రేక్షకులని అలరించనుంది. వారి పెర్ఫార్మెన్స్ లు కాంప్లెక్స్ లేయర్డ్, అనూహ్యా కథనానికి ప్రాణం పోస్తాయి అని హెడ్ అఫ్ ఒరిజినల్స్, ఇండియా సౌత్ఈస్ట్ , ప్రైమ్ వీడియో అపర్ణ వురోహిత్ అన్నారు. మా కస్టమర్లకు ప్రత్యేకమైన, వైవిధ్యమైన ఆకట్టుకునే కథనాలను అందించడమే మా లక్ష్యం. ఈ క్రమంలో 'ధూత' ఖచ్చితంగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తుంది" అన్నారు. నార్త్స్టార్ ఎంటర్టైన్మెంట్ ప్రై. నిర్మాత శరత్ మరార్ మాట్లాడుతూ.. ధూత అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలుగు సిరీస్లలో ఒకటి. ఎంతో కాలం శ్రమ, అపారమైన అంకితభావం, అవిశ్రాంత ప్రయత్నాల ఫలితం. మొదటి నుంచీ, దర్శకుడు విక్రమ్ ఊహించినంత లోతుగా, వివరంగా ఒక కాన్సెప్ట్, కథ పూర్తి సామర్థ్యాన్ని చూపించే విధంగా సిరిస్ ని మలచాలని ముందే అనుకున్నాం. ధూత నాగచైతన్యకు గొప్ప స్ట్రీమింగ్ అరంగేట్రం అవుతుంది. ఈ విషయంలో మాకు ఎంతో ఆనందంగా వుంది. ముగ్గురు అసాధారణ మహిళా కథానాయకులు ఇందులో చాలా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సిరిస్ తో మునుపెన్నడూ లేని విధంగా, అసాధారణమైన పెర్ఫార్మెన్స్ లు, అనూహ్యామైన కథనంతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు అందిస్తున్న ప్రైమ్ వీడియోకు ధన్యవాదాలు" తెలిపారు.

# రజనీకాంత్‌ని సూపర్‌స్టార్ అని పిలవను

తమిళ యువహీరో విష్ణు విశాల్ పరిచయం అవసరం లేదు. ఇంతకు ముందు రానాతో కలిసి అరణ్యలో నటించాడు. అతడికి తమిళంలో చక్కని ఫాలోయింగ్ ఉంది. టెన్నిస్ స్టార్ జ్వాలా గుత్తాను పెళ్లాడిన అతడిపై తెలుగు సర్కిల్స్ లోను ఆసక్తి నెలకొంది. అయితే రాంగ్ రీజన్స్ తో ఇటీవల రజనీకాంత్ అభిమానులచే ట్రోలింగ్కు గురయ్యాడు. నవంబర్ 14 న అతడు కమల్ హాసన్ – అమీర్ ఖాన్లతో ఒక ఫోటోను తన సోషల్ మీడియాలో షేర్ చేసాడు. క్యాప్షన్లో వారిని సూపర్ స్టార్స్ అని పిలిచాడు. అయితే రజనీకాంత్ను మాత్రమే తమిళులు సూపర్ స్టార్ అని ముద్దుగా పిలుచుకులటారు. విష్ణు క్యాప్షన్లను చూసిన రజనీకాంత్ అభిమానులు తలైవర్ మాత్రమే సూపర్ స్టార్ అంటూ ట్రోల్ చేశారు. తీవ్ర వ్యతిరేకత తర్వాత విష్ణు తన పోస్ట్ శీర్షికను సవరించాడు. దాంతో పాటే ఒక మెసేజ్ ని షేర్ చేసాడు. తనే తీసుకుంటాడా? సూపర్ స్టార్ రజనీకాంత్తో కలిసి విష్ణు విశాల్ 'లాల్ సలామ్'లో స్క్రీన్ షేర్ చేసుకోనున్నాడు. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2024 పొంగల్ సందర్భంగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. అయితే రజనీని సూపర్ స్టార్ అని అనకపోవడంతో అభిమానులు విరుచుకుపడ్డారు. కమల్ హాసన్ – అమీర్ ఖాన్లకు సూపర్ స్టార్ టైటిల్ను ఉపయోగించడం పట్ల రజనీకాంత్ అభిమానులు మనస్తాపం చెందారు. విష్ణు విశాల్ను ట్రోల్ చేసి, సూపర్ స్టార్ ఒక్కరే ఉంటారని, అది రజనీకాంత్ అని విరుచుకుపడ్డారు. ఆ తర్వాత విష్ణు తన క్యాప్షన్ను మార్చారు. విష్ణు విశాల్ తన వైఖరిని వివరిస్తూ తాజాగా ఒక మెసేజ్ ఇచ్చారు. "సూపర్ స్టార్లు ఒక కారణం కోసం సూపర్ స్టార్లు... నేను నా ట్వీట్ను ఎడిట్ చేసినంత మాత్రాన నన్ను బలహీన పరుస్తుంది... నేను సూపర్స్టార్ అయిన ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తాను... కాబట్టి మీరందరూ నా టైమ్లైన్లో ప్రతికూలతను వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ... మాకు ఒకే ఒక్క సూపర్స్టార్ బిరుదు ఉంటుంది...కానీ స్టార్ డమ్ సాధించిన ప్రతి ఒక్కరూ సూపర్ స్టార్లు. అందరినీ ప్రేమించండి.. ప్రేమను పంచండి. ద్వేషం కాదు. గాడ్ బ్లెస్ " అని రాసారు. ప్రస్తుతం నెట్ఫ్లిక్స్లో ప్రసారం అవుతున్న గట్ట కుస్తీలో విష్ణు విశాల్ చివరిగా కనిపించారు. తదుపరి విక్రాంత్తో 'లాల్ సలామ్' 2024 పొంగల్లో థియేటర్లలో విడుదల అవుతుంది. లాల్ సలామ్ లో రజనీకాంత్ పొడిగించిన



అతిధి పాత్రలో నటించనున్నారు.




## ఇండియన్-2

### బిహైండ్ ఏం జరుగుతోంది?

భారతీయులు ఇద్దరా? ముగ్గురా? నలుగురా? అన్నది ఇప్పుడు అందరి ముందున్న సందేహం. రెండు దశాబ్దాల తర్వాత శంకర్ 'భారతీయుడు' సీక్వెల్ తెరకెక్కిస్తోన్న నేపథ్యంలో వస్తోన్న సందేహాలివన్ని. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. విజయవాడలో కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే నాలుగు గంటల ఫుటేజ్ వచ్చిందని దాన్ని కత్తిరించే పనిలో శంకర్ అండ్ కో బిజీగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో భారతీయుడు ఫ్రాంచైజీ నుంచి ఎన్ని భాగాలు రిలీజ్ అవుతున్నాయి? అన్న దానిపై రకరకాల ప్రచారాలు తెరపైకి వస్తున్నాయి. నాలుగు గంటల ఫుటేజీని రెండు భాగాలు చేసి 'భారతీ యుడు-2'.. 'భారతీయుడు-3'గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు వినిపిస్తుంది. అయితే ఇదంతా మేకర్స్ నుంచి క్లారిటీ లేని అంశం. అవినీతి..లంచంపై పోరాటాన్ని ఎన్ని భాగాలుగా తీయడానికైనా ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో ఇది నమ్మలేని నిజం అవ్వడానికి అవకాశాలు అంతే బలంగా కనిపిస్తున్నాయి. ఇటీవలే 'భారతీయుడు 2' నుంచి ఓ వీడియో రిలీజ్ అయింది. అది టీజరా? ట్రైలరా? అన్నది ఓ కన్ ఫ్యూజన్. ప్రచార చిత్రాలైతే అంత పేలవంగా ఎలా ఉంటా యని కొంతమంది అంటుంటే? అది కేవలం రఫ్ ఫుటేజ్ అని మరికొంత మంది అంటున్నారు. సిసలైన ట్రీట్ ముందుంటుంది? అంటూ ఆశావహులు మరికొంత మంది. అలాగే అనిరుద్ స్కోర్ చేసిన పాట కూడా రిలీజ్ అయింది. దీనికి డివైడ్ టాక్ వచ్చింది. మరోవైపు 'గేమ్ ఛేంజర్' ఆన్ సెట్స్ లో ఉంది. ఇండియన్ -2ని రెండు బాగాలు చేస్తే వీటన్నింటిని శంకర్ ఎలా మ్యానేజ్ చేస్తున్నారు? ఇది సాధ్యమయ్యే పనేనా? అన్నది మరో డౌట్. ఇలా ఇన్నిరకాల కన్ ఫ్యూజన్లు పంపిణీ వర్గంల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈ సందేహాలన్నింటిని నివృఎత్తి చేయగలిగేది కేవలం శంకర్ మాత్రమే. మరి ఆ ఛాన్స్ ఎప్పుడు తీసుకుంటారు? అన్నది ఆ పెరుమాళ్లకే ఎరుక.

# 22ఏళ్ల తర్వాత కమల్ హాసన్ మూవీ రీరిలీజ్

విశ్వనటుడు కమల్ హాసన్ ప్రధాన పాత్రలో సురేష్ కృష్ణ దర్శకత్వం వహించిన 'ఆళవంధన్' నాటి మేటి క్లాసిక్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రానికి ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 2001లో విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభించినప్పటికీ ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ విభాగంలో జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ సినిమా 22 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. అదే విషయాన్ని ప్రకటిస్తూ దర్శకుడు సురేష్ కృాఎష్ణ సోషల్ మీడియాల్లో ఇలా రాసారు. "ఆళవంధన్ 22 సంవత్సరాల వేడుకలు- ఒక కల్ట్ క్లాసిక్ - ఏకైక ఉలగనాయగన్ కమల్ హాసన్" అని వ్యాఖ్యను జోడించారు. 'ఆళవంధన్'లో కమల్ హాసన్ కవల సోదరులుగా ద్విపాత్రాభినయం చేయగా, రవీనా టాండన్, మనీషా కొయిరాలా కథానాయికలుగా నటించారు. కమల్ హాసన్ విలన్గా, హీరోగా రెండు పాత్రలతో అభిమానులను ఆశ్చర్యపరిచారు. జీవితం గురించి భిన్నమైన భావజాలం కలిగిన కవల సోదరుల గురించిన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. సురేష్ కృాఎష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మహేష్ మహదేవన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించగా, శంకర్-ఎహసాన్-లాయ్ పాటలు స్వరపరిచారు. ఆళవందన్సినిమా తెలుగు అభయ్ గా అనువాదమై తెలుగులోను విడుదలైంది. ఇప్పుడు ఈ మూవీ రీ రీరిలీజ్ కు రెడీ అవుతుందని కోలీవుడ్ లో టాక్ వినిపిస్తుంది. అభయ్ సినిమాకు కమల్ హాసన్ స్క్రీన్ ప్లే అందించడం విశేషం. కమల్ అజేయమైన కెరీర్ జర్నీ: కమల్ హాసన్ ఇటీవల బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉన్నారు. వీటిలో శంకర్ 'భారతీయుడు 2' చిత్రం 2023-24 సీజన్ మోస్ట్ అవైటెడ్ మూవీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎట్టకేలకు ఈ సినిమా నిర్మాణానంతర పనులు పూర్తి చేసుకుని, తొలి కాపీ రెడీ అంటూ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఇటీవల ప్రకటించడంతో అభిమానుల్లో ఒకటే ఉత్కంఠ నెలకొంది. ఈ సీక్వెల్లో విశ్వనటుడు కమల్ హాసన్ సేనాపతిగా తన పాత్రను తిరిగి పోషిస్తుండడం ఆసక్తికరం. భారతీయుడు 2 చిత్రం మొదటి భాగం కథతో కనెక్టివిటీ ఉన్నది. 1996 బ్లాక్ బస్టర్ కి ఫక్తు సీక్వెల్ కథతో కాకున్నా, ఇది యూనిక్ టచ్ తో అలరిస్తుందని ఇంతకుముందే శంకర్ వెల్లడించారు. చాలా సంవత్సరాల తర్వాత శంకర్ -కమల్ హాసన్ తిరిగి కలిసి పని చేస్తుండడంతో అభిమానుల్లో ఒకటే ఉత్కంఠ నెలకొంది. రెడ్ జెయింట్ మూవీస్తో కలిసి లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, సిద్ధార్థ్, గురు సోమసుందరం,



బాబీ సింహా తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించగా, రవి వర్మన్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. తనే తీసుకుంటాడా? లోకేష్ కనగరాజ్ విక్రమ్ (2022)లో చివరిసారిగా కనిపించిన కమల్ హాసన్ వరుస చిత్రాల్లో నటిస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న కల్కి 2898ఏ, హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్న 233 .. మణిరత్నం దర్శకత్వంలో 234 చిత్రాలతో బిజీగా ఉన్నాడు. 234 చిత్నం 1987 క్లాసిక్ ఫిల్మ్ నాయకన్ తర్వాత లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ .. ప్రఖ్యాత దర్శకుడు మణిరత్నమ్ ల రెండవ చిత్రం థగ్ లైఫ్ టైటిల్ ని ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే ఆకట్టుకుంది.

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# రతికను చివరి స్థానానికి నెట్టేసిన హౌస్‌మేట్స్

## ప్రియాంక పెళ్లి డేట్ ఫిక్స్.. నిప్పులు పోస్తావా అంటూ రతికకి నాగార్జున ప్రశ్న

బిగ్‌బాస్ సీజన్-7లో ఫ్యామిలీ వీక్ ఎంత ఎమోషనల్‌గా సాగిందో అందరం చూశాం. ఇప్పటి వరకు జరిగిన అన్నీ సీజన్స్‌లోకి ఈ ఉల్టా వుల్టా ఫ్యామిలీ వీకే హైలెట్ అయిందని ఆడియన్స్ కూడా అనుకున్నారు. ఇక ఈ ఫ్యామిలీ వీక్లో భాగంగా ప్రియాంక జైన్ కోసం తన లవర్ శివకుమార్ హౌస్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఎన్నడూ లేనిది వీళ్లిద్దరి మధ్య అదే రోజు పెళ్లి టాపిక్ పబ్లిక్కా రావడం.. బిగ్‌బాస్ అయిన వెంటనే చేసుకుందామని ఇద్దరూ చెప్పుకోవడం కూడా చకచకా జరిగిపోయాయి. అయితే తాజాగా ప్రియాంక పెళ్లి గురించి నాగార్జున వీకెండ్ ఎపిసోడ్‌లో మాట్లాడారు. అంతేకాదు పెళ్లి డేట్ గురించి కూడా ఓ సలహా ఇచ్చారు.

### నాగ్ ప్రామిస్

శనివారం ఎపిసోడ్లో ఫ్యామిలీ వీక్ గురించి నాగార్జున కాసేపు మాట్లాడారు. ఇక ప్రియాంక లేవగానే హా.. ఎప్పుడమ్మా పెళ్లి అంటూ నాగ్ అడిగారు. ఇప్పుడు చేసుకోవడానికైనా రెడీ సార్.. ఇక్కడే చేసేసుకుంటా అంటూ ప్రియాంక అంది. నువ్వు ఉన్నావ్, నేనూ ఉన్నాను.. కానీ పెళ్లి కొడుకు శివ లేడు కదా.. కనుక డేట్ ఫిక్స్ చేసి చెప్పు నేను వస్తా అంటూ నాగ్ అన్నారు. సార్ మీరు నిజంగా వస్తారా.. ప్రామిస్ అంటూ ప్రియాంక అడిగింది. కచ్చితంగా వస్తా అమ్మా.. అయితే ఈ ఏడాది




డిసెంబర్ 31 లోపు డేట్ ఫిక్స్ చెయ్ నేను వచ్చేస్తా పెళ్లికి అంటూ నాగ్ అన్నారు.

### నిప్పులు పోస్తావా

ఆ తర్వాత రతిక రోజ్ని సరాదాగా ఓ ప్రశ్న వేశారు నాగ్. రతిక రోజ్.. ఏంటి శివ్ (ప్రియాంక లవర్) రోజా వువ్వు ఇస్తానంటే తీసుకుంటాను అంటున్నావ్.. ప్రియాంక జీవితంలో నువ్వు నిప్పులు పోస్తావా అంటూ నాగ్ అడిగారు. అవును సార్ తెగ నవ్వుతూ తీసుకుంటాను అంది ఆ రోజు అంటూ ప్రియాంక కూడా చెప్పింది. అలా కాదు సార్ ఒక అన్నయ్యగా తను ఇస్తాడని అనుకున్నా అంటూ రతిక అంది. దీంతో నాగార్జున పెంద కౌంటరే వేశారు. రతిక నువ్వు ఎప్పుడు ఎవరిని అన్నయ్య అంటావో మాకు తెలీదు అంటూ పంచ్ ఇచ్చారు. దీనికి ప్రశాంత్ చేయి అడ్డం పెట్టుకొని మరీ తెగ నవ్వేసుకున్నాడు. దీంతో ఏంటి ప్రశాంత్ నీకు బాగా నవ్వొస్తుంది అంటూ నాగ్ మరో కౌంటర్ వేశారు.
అయితే ఫ్యామలీ వీక్లో ప్రియాంక కోసం వచ్చిన శివ్ అందరికీ గట్టిగానే బిస్కెట్లు వేశాడు. అలానే రతికను చూసి క్రీమ్ బిస్కెట్ వేశాడు. రతిక గారు పేరుకు తగ్గట్లే మీరు నవ్వినా, ఏడ్చినా, కోపపడినా ఏం చేసినా మీ ఫేస్ మొత్తం రెడ్ రోజ్లా అయిపోతుంది అంటూ శివ్ అన్నాడు. దీనికి హర్ట్ అయిన ప్రియాంక ఇంకెందుకు ఈ రోజ్ కూడా ఇచ్చేసే అని శివతో అంది. లేదు.. ఆమెకు మరో రోజ్ ఇస్తా అంటూ శివ అనడంతో రతిక నవ్వింది. దీనికే నాగార్జున ఈరోజు ఎపిసోడ్లో కౌంటర్ వేశారన్నమాట.
ఎప్పుడైతే బిగ్ బాస్ హౌస్లోకి అడుగుపెట్టారో.. పర్సనల్ అంటూ ఏమీ లేదు.. వారి వ్యక్తిగత విషయాలన్నీ బహిర్గతం అయిపోతున్నాయి. అయితే కేవలం వ్యక్తిగత విషయాలను మాత్రమే కాకుండా.. తన పర్సనల్ విషయమైన పీరియడ్స్ గురించి కూడా చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది బిగ్ బాస్ హౌస్లో.

## నాకు పీరయడ్స్ అన్న విషయం ముందే చెప్పుకోవాలా?

బిగ్ బాస్ హౌస్లో నామినేషన్స్ హీట్ మామూలుగా లేదు. గత సీజన్లలో ఎప్పుడూ చూడనంతగా.. నోటికి పనిచెప్తున్నారు కంటెస్టెంట్స్. పదో వారంలో భోలే ఎలిమినేషన్ తరువాత.. సోమ,మంగళ వారాల్లో 11వ వారం నామినేషన్స్ జరిగాయి. అయితే ఈ నామినేషన్స్లో శోభాశెట్టి-ప్రిన్స్ యావర్ల మధ్య హీట్ డిస్కషన్ నడిచింది.

మొదటి యావర్.. శోభాశెట్టిని నామినేట్ చేస్తూ.. కెప్టెన్గా ఫెయిల్ అయ్యిందని.. రాజమాతగా తనని అన్ ఫెయిర్ నామినేట్ చేసిందని.. అమర్ దీప్ పట్ల పక్షపాతంగా వ్యవహరించి అతన్ని సేవ్ చేసి తనని నామినేట్ చేసిందని ఆరోపించాడు. అనంతరం యావర్ని రివేంజ్ నామినేషన్ చేసింది శోభాశెట్టి. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. నా మైండ్ నెగిటివిటీగా ఉందని అన్నావ్.. కెప్టెన్గా నేను ఏం మిస్టేక్స్ చేశానో చెప్పాలని యావర్ని నిలదీసింది శోభాశెట్టి.



దీంతో యావర్.. నువ్వు డిప్యూటీ కెప్టెన్ కదా.. నువ్వేం చేశావో చెప్పు.. మనకి బిగ్ బాస్ నుంచి లేఖ వచ్చింది కదా.. దాంట్లో కెప్టెన్, డిప్యూటీ కెప్టెన్ వీఐపీ రూంలో పడుకోవాలని చెప్పారు కదా.. మరి నువ్వెక్కడ పడుకుంటున్నావ్ అని అడిగాడు యావర్. దాంతో శోభాశెట్టి.. నేను మూడు రోజులు వీఐపీ రూంలో పడుకున్నాను.. నా పర్సనల్ ప్రాబ్లమ్ వల్ల వేరే చోట పడుకున్నాను అని చెప్పింది శోభా.

పర్సనల్ ప్రాబ్లమ్ అందరికీ ఉంటాయి.. అమర్ దీప్కి కూడా బ్యాక్ పెయిన్ ఉంది.. తను కూడా డిప్యూటీ కదా.. అతను కూడా అక్కడే పడుకున్నాడు.. మరి నువ్వెందుకు బిగ్ బాస్ చెప్పినట్టు చేయలేదు అని నిలదీశాడు యావర్.




దీంతో శోభాశెట్టి.. తన పర్సనల్ ప్రాబ్లమ్ని బహిర్గతం చేసింది.. నేను నా పీరియడ్స్లో ఉన్నాను.. ఈ మాట నేను నీకు చెప్పకూడదు.. కానీ నువ్వు నన్ను క్వశ్చన్ చేస్తున్నావ్ కాబట్టి చెప్తున్నా.. నాకు పీరియడ్స్ కాబట్టి బెడ్ లేకుండా పడుకుందాం అని స్టాండర్డ్ రూంలో పడుకున్నా.. ఈ విషయాన్ని నేను నీతో చెప్పాలా? ఇది చెప్పాల్సిన విషయమా? అంటూ మొత్తం చెప్పేసింది శోభాశెట్టి. దీంతో యావర్కి మైండ్ బ్లాక్ అయ్యింది.. సరే ఈ విషయాన్ని వదిలెయ్.. నీ బాధని నేను గౌరవిస్తున్నాను అని అనేశాడు.
ఈ టాస్క్ ప్రతి సీజన్లో ఉంటుంది. అయితే వాళ్లు వాళ్లు నిర్దేశించుకున్న స్థానాలకూ.. ప్రేక్షకులు ఇచ్చే స్థానానికి సంబంధం ఉండదు కానీ.. హౌస్లో ఉన్న వాళ్లు మాత్రం.. నేను నెంబర్ 1 అంటే నేను నెంబర్ 1 అని పోటీ పడ్డాడు.

అయితే హౌస్ మొత్తం ఏకాభిప్రాయంతో ఏ స్థానంలో ఉండాలని డిసైడ్ అవుతారో.. వాళ్లు వెళ్లి ఆ స్థానంలో నిలబడాలని చెప్పడంతో.. అంతా కలిసి.. రతికని చివరి స్థానానికి నెట్టేశారు. తాజా ప్రోమోలో ఈ నెంబర్ గేమ్ రంజుగా సాగింది. అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అంటూ.. దాదావు మూడు గంటలకు పైగా జరిగిన ఈ నెంబర్ గేమ్లో వివిధ స్థానాల కోసం తన్నుకుని చచ్చారు.

మొదట నెంబర్ 01 స్థానం కోసం.. గౌతమ్, యావర్, అర్జున్, శివాజీలు పోటీ పడ్డారు. నెంబర్ 2 స్థానం కోసం ప్రియాంక, పల్లవి ప్రశాంత్లు పోటీ పడ్డారు. శోభాశెట్టి నెంబర్ 03లో నిలబడింది. ఇక రతికా అయితే.. నేను టాప్ 5లో ఉండాలని అనుకుంటున్నానని ఆ స్థానాన్ని ఫిక్స్ చేసేసుకుంది. ఇక అమర్ దీప్, అశ్వినిలు నెంబర్ 04లో నిలబడ్డారు.

ఇక ఇంటి సభ్యుల ఏకాభిప్రాయం అనేసరికి.. హౌస్ మేట్స్ అంతా రతికపై దండెత్తారు. బిడ్డా.. బిడ్డా అంటూ రతికకు కోచింగ్ ఇస్తున్న శివాజీ కూడా.. రతికకి పదోస్థానానికి నెట్టేశారు. ఇక అర్జున్తో అయితే రతికకి గట్టిగానే గొడవ అయ్యింది. ఇది హౌస్ తీసుకున్న నిర్ణయం అని శివాజీ అనడంతో.. తప్పక వెళ్లి పదో స్థానంలో నిలబడింది రతిక.

ఇక అమర్ దీప్ అయితే.. నా స్థానం నెంబర్ వన్.. అది నాదే అని మరీ మరీ చెప్తున్నా.. అంటూ వెళ్లి ఆరో నెంబర్లో నిలబడ్డాడు. ఇక శోభాశెట్టికి ఏడో స్థానం ఇచ్చారని తెగ ఏడ్చేసింది. నాకు ఏడో స్థానం ఇవ్వడం ఏంట్రా.. నాకు లక్ ఫేవర్ చేసింది అని అంటున్నారు.. అని సీరియల్ బ్యాచ్ దగ్గర భోరు భోరున ఏడ్చేస్తుంది శోభాశెట్టి. ఆమె బాధలో అర్ధం ఉంది.. ఎందుకంటే ఫేవ్ చేసింది లక్ కాదు.. బిగ్ బాస్ మేనేజ్మెంట్ కోటా.. హోస్ట్ నాగార్జున. అసలు నిన్ను 11వ వారం వరకూ ఉంచడమే ఎక్కువ. లక్ ఫేవర్ చేయడం అంటే మామూలుగా కాదు.. హోస్ట్ నాగార్జున, స్టార్ మా రికమండేషన్ లేకపోతే.. ఈపాటికి ఎప్పుడో హౌస్ బయటకు రావాల్సింది శోభాశెట్టి. కానీ అదృాఎష్టం కలిసి రావడంతో.. ఇంకా హౌస్లో ఉంది. ఏడో ప్లేస్ ఇచ్చారంటూ ఏడ్చేస్తుంది కానీ.. ఈమె ఆటకి అది కూడా ఎక్కువే సుమీ.

సూర్య చిత్ర
శుక్రవారం 17 నవంబర్ 2023

# ఈ వారం థియేటర్, ఓటీటీల్లో విడుదల కానున్న చిత్రాలు, వెబ్ సీరీస్‌లు

## ఓటీటీలో మలయాళ సినిమాల హవా







ప్రస్తుత రోజుల్లో సినీ ప్రేక్షకులు ఎక్కువగా ఓటీటీలపైనే ఆధారపడుతున్నారు. సినిమాలు కుటుంబంతో కలసి ఇంట్లోనే చూసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో ప్రతివారంలో రిలీజయ్యే సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. ఓటీటీలు వచ్చాక భాషతో సంబంధం లేకుండా చిన్న చిత్రాలను సైతం ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అంతే కాకుండా దక్షిణాదిలో మలయాళంలోనూ ప్రతివారం సినిమాలు ఓటీటీలో సందడి చేస్తున్నాయి. తెలుగు డబ్బింగ్ వెర్షన్లు ఉన్న సినిమాలకు మరింత ఆదరణ లభిస్తోంది. అలాగే ఈ వారంలో మిమ్మల్ని అలరించేదుకు వస్తోన్న మాలీవుడ్ చిత్రాలేవో ఓ లుక్కేద్దాం.

ఓటీటీలో అలరిస్తోన్న మాలీవుడ్ సినిమాలు ఇవే!




1. కన్నూరు స్క్వాడ్ – మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన చిత్రం కన్నూరు స్క్వాడ్. ఈ మూవీ మలయాళంలో రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. ఈ సూపర్ హిట్ మూవీ ఈ శుక్రవారం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్లో స్ట్రీమింగ్ కానుంది.

2.మాస్టర్పీస్ వెబ్ సిరీస్ – నిత్య మీనన్ ప్రధాన పాత్రలో వచ్చిన మలయాళ కామెడీ వెబ్ సిరీస్ ఇది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్లనే అందుబాటులో ఉంది.

3.కాసర్ గోల్డ్ – రెండున్నర కోట్ల విలువైన బంగారం చోరీ చుట్టూ తిరిగే యాక్షన్ థ్రిల్లర్ మూవీగా కాసర్ గోల్డ్ తెరకెక్కించారు. ఈ సినిమా మలయాళంలో సూపర్ హిట్ టాక్ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం అక్టోబర్ 13 నుంచి నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతోంది.

4.వాలట్టీ – రెండు కుక్కల చుట్టూ తిరిగే ఎమోషనల్ కథే వాలట్టీ. కుక్కలకు కూడా ఫీలింగ్స్ ఉంటాయని చెప్పే ప్రయత్నంలో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రం నవంబర్ 7 నుంచే డిస్నీ ప్లస్ హాట్‌స్టార్లో స్ట్రీమింగ్ అవుతోంది.

5.18 ప్లస్ – ప్రేమ, స్నేహం, కుటుంబ మద్దతు లేకుండా లేచిపోయి పెళ్లి చేసుకునే జంట ఇబ్బందులే కథాంశంగా తీసిన చిత్రమిది. సోనీలివ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోన్న ఫీల్ గుడ్ మూవీ ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంది.

6.నెయ్మార్ – మనషులు, జంతువుల మధ్య ఉండే రిలేషన్ను చాటి చెప్పే సినిమా నెయ్మార్. నెయ్మార్ అనే ఓ కుక్క ఇద్దరు స్నేహితుల జీవితాలను ఎలా మార్చిందనేది కథాంశాన్నే తెరకెక్కించారు. ఈ సినిమా కూడా హాట్‌స్టార్లో అలరిస్తోంది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 17 నవంబర్ 2023

# చంద్రమోహన్ గురించి తెలియాల్సిన విషయాలు








**హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్ గా విభిన్నమైన పాత్రలను పోషించిన మల్లంపల్లి చంద్రశేఖర్ రావు (చంద్రమోహన్) అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే.**

1945 మే 23వ తేదీన కృాఎష్ణాజిల్లాలో జన్మించిన చంద్రమోహన్ ఇప్పటివరకు 200 పైగా సినిమాల్లో హీరోగా, 900 సినిమాలకు పైగా సినిమాల్లో విభిన్నమైన పాత్రలను పోషించారు. 1966లో రంగులరాట్నం చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి ప్రవేశించారు.

ఎన్నో హిట్ సినిమాల్లో హీరోగా నటించారు. అప్పుడే హీరోయిన్లుగా రంగ ప్రవేశం చేసిన జయప్రద, శ్రీదేవి సినిమాల్లో హీరోగా నటించే ఛాన్స్ వచ్చింది. సిరిసిరిమువ్వలో చంద్రమోహన్ తనదైన పాత్ర పోషించి గుర్తింపు సాధించారు. ఈ సినిమాలో ఆయన నటనకు ఎన్నో పురస్కారాలు లభించాయి. 2005 సంవత్సరంలో అతనొక్కడే సినిమాకు గాను నంది పురస్కారం లభించింది. 2021 సంవత్సరంలో తెలుగు బుక్ ఆఫ్ ది రికార్డ్ లో చోటు దక్కింది. రఘుపతి వెంకయ్య అవార్డు కూడా నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పొందారు. 2000 సంవత్సరం నుంచి చంద్రమోహన్ ఉత్తమ సహాయ నటుడిగా గుర్తింపు పొందడమే కాకుండా హాస్యనటుడిగా మంచి పేరు



సంపాదించారు.

రంగుల రాట్నం తర్వాత బంగారు పిచ్చుక, ఆత్మీయులు అనే రెండు సినిమాలు ఆయనలో ఉన్న మంచి నటుడిని వెలికి తీశాయి. బొమ్మ బొరుసు అనే సినిమాతో 1971లో మరోసారి మంచి గుర్తింపు సాధించారు. ఇదే సంవత్సరంలో రామాలయం, లాల్ పత్తర్ అనే రెండు సినిమాల ద్వారా మరోసారి తన నటనను నిరూపించుకోవడంతోపాటు 1975లో యశోద కృాష్ణ అనే సినిమాతో ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారు.

చంద్రమోహన్ తన పర్సనాలిటీ వల్ల చాలా ఇబ్బందులు పడ్డానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీలో ఎన్టీఆర్కి అభిమానిని అని చెప్పిన చంద్రమోహన్.. ఎన్టీఆర్తో కంటే ఏఎన్నార్తో ఎక్కువ సినిమాలు చేశానని చెప్పుకొచ్చారు.

చంద్రమోహన్ తన పర్సనాలిటీ వల్ల చాలా ఇబ్బందులు పడ్డానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీలో ఎన్టీఆర్కి అభిమానిని అని చెప్పిన చంద్రమోహన్.. ఎన్టీఆర్తో కంటే ఏఎన్నార్తో ఎక్కువ సినిమాలు చేశానని చెప్పుకొచ్చారు.





చంద్రమోహన్ తన పర్సనాలిటీ వల్ల చాలా ఇబ్బందులు పడ్డానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీలో ఎన్టీఆర్ ()కి అభిమానిని అని చెప్పిన చంద్రమోహన్.. ఎన్టీఆర్తో కంటే ఏఎన్నార్ ()తో ఎక్కువ సినిమాలు చేశానని చెప్పుకొచ్చారు. ఇంకా ఆయన ఏం చెప్పారంటే..

నేను కాలేజీలో ఉండగానే రామారావుగారి అభిమానిని. ఆయనంత అందగాడు ఏ సినీ ఇండస్ట్రీలో ఉండడు అని నా అభిప్రాయం. ఆయన పోషించిన కృాఎష్ణుడు, కర్ణుడు, దుర్యోధనుడు పాత్రలంటే నాకు చాలా ఇష్టం. ఈ జన్మలో అలాంటి వేషాలు నేను వేయలేను. అందుకే ఆ అభిమానం మరింత పెరిగిందేమో. అవకాశాలను బట్టి ఆయనతో కలసి కొన్ని సినిమాలు చేశాను. అయితే రామారావుగారితో కంటే నాగేశ్వరరావుగారితోనే ఎక్కువ చిత్రాలు పనిచేశాను. రామారావుగారి డిసిప్లిన్ అంటే నాకు చాలా గౌరవం. ఆయనలా ఉండాలని ప్రయత్నించాను కానీ నా వల్ల కాలేదు.

## పర్సనాలిటీ వల్ల ఇబ్బందులు...

అయితే అడుగు ఎత్తు ఎక్కువుంటే నన్ను దాటి వెళ్లిపోయేవాడివయ్యా అని ఏఎన్నార్ అంటూ ఉండేవారు. అలా మరో అడుగు ఎత్తు ఉండుంటే ఇన్ని సినిమాలు చేసేవాడినా అనేది సందేహమే. రామారావుగారిలా పౌరాణిక వేషాలు వేయాలి, పద్యాలు పాడాలని కోరిక నాకు ఉండేది. కానీ అప్పుడు నిజంగా పర్సనాలిటీ అడ్డం పడింది. నా పక్కన నటించిన హీరోయిన్స్తో కూడా హైట్ పరంగా కొన్ని సమస్యలు వచ్చాయి. యశోదాకృాఎష్ణ ( ) చిత్రంలో నటించేటప్పుడు శ్రీదేవి () చాలా చిన్న పిల్ల. షూటింగ్ అయ్యాక మద్రాసు తిరిగి వస్తున్నప్పుడు ఒళ్లో పడుకుని నిద్ర పోయేది. ఆమె నా మొదట్లో నా పక్కన హీరోయిన్గా నటించింది కానీ నా కంటే పొడుగు పెరిగిపోయింది. మీ పక్కన మళ్లీ ఎప్పుడు హీరోయిన్గా చేస్తాను? అనేది కానీ అది జరగలేదు. ఇలా కొన్ని సందర్భాల్లో పర్సనాలిటీ వల్ల ఇబ్బందులు పడ్డాను అని చంద్రమోహన్ ( ) చెప్పుకొచ్చేవారు.









# యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన స్పార్క్ మూవీతో విక్రాంత్ డెబ్యూ హీరోగా, డైరెక్టర్గా మెప్పిస్తారు

విక్రాంత్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా స్పార్క్ లైఫ్. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మెహరీన్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు..

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

★ కొత్తవాళ్లు, ఎక్స్పీరియెన్స్డ ఆర్టిస్టులతో కలిసి పని చేసే క్రమంలో చాలా విషయాలు నేర్చుకుంటాం. స్పార్క్ సినిమాతో హీరోగా, దర్శకుడిగా పరిచయం అవుతున్న విక్రాంత్ .. నాతో కలిసి నటించాలనుందంటూ చెప్పారు. అలాగే మూవీ స్క్రిప్ట్ విన్నాను, నచ్చింది.



★ విక్రాంత్గారు స్పార్క్ మూవీ కోసం చేసిన రీసెర్చ్ నన్ను ఆకట్టుకుంది. నా పాత్ర, లుక్ కొత్తగా ఉంటుందని చెప్పారు. నేను ఇంకా సినిమా చూడలేదు. కానీ.. పాటలు చూశాను. నా లుక్, పాటలను తెరకెక్కించిన విధానం నన్నెంతో ఆకట్టుకుంది. విక్రాంత్ తను చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అర్థమైంది.

★ స్పార్క్ మూవీలో నేను లేఖ పాత్రలో కనిపిస్తాను. ఎంతో ఇంపార్టెన్స్ ఉన్న రోల్ నాది. సినిమా నాతోనే స్టార్ట్ అవుతుంది. నాతోనే ఎండ్ అవుతుంది. ఇలాంటి థ్రిల్లర్లో నటించటం నాకు కూడా కొత్తగా అనిపించింది.

★ ప్రతీ మనిషి జీవితంలో ఉన్నతి స్థాయికి ఎదగాలనే కలలు కంటుంటారు. నేను కూడా అంతే. కన్న కలలను నిజం చేసుకునే క్రమంలోనే ఎవరైనా ముందుకు వెళతారు. నేను కూడా అంతే. ఈ సినిమాలో నేను చేసిన లేఖ పాత్ర కూడా అలాగే ఉంటుంది. అందుకనే నేను కనెక్ట్ అయ్యాను.

★ యు.ఎస్లో జరిగిన కొన్ని నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని విక్రాంత్ కథను తయారు చేశారు. కమర్షియల్ ఎలిమెంట్స్ను మిక్స్ చేసి థ్రిల్లర్ మూవీగా తెరకెక్కించారు.

★ విక్రాంత్ అమెరికాలో మంచి పోజిషన్లో సెటిలయ్యారు. అయితే కూడా తనకు సినిమా చేయాలనే డ్రీమ్ ఉండటంతో దాన్ని పూర్తి చేసుకోవటానికి ఇక్కడకు వచ్చారు. ముందు వేరే డైరెక్టర్ అనుకున్నారు. కానీ.. చివరకు విక్రాంత్ సినిమాను డైరెక్ట్ చేశారు. ఓ వైపు తొలిసారి హీరోగా చేస్తూనే డైరెక్షన్ చేయటం అనేది ఎంతో కష్టంతో కూడుకున్న పని. కానీ విక్రాంత్ ఎంతో హార్డ్ వర్క్ చేసి సినిమాను కంప్లీట్ చేశారు. ఓ డెబ్యూ హీరో ఇంతలా కష్టపడటం మామూలు విషయం కాదు..తను డెబ్యూ హీరోగా, డైరెక్టర్గా మెప్పిస్తారు.

★ ప్రతీ సినిమా నటిగా నాకెంతో ప్రత్యేకమైనదే. స్క్రిప్ట్, రోల్ నచ్చినప్పుడే ఓకే చేస్తాను. అది కెరీర్ పరంగానూ ఎంతో హెల్ప్ అవుతుంది. నన్ను ఇష్టపడేవారు, ప్రేక్షకులే నాకు ఇన్స్పిరేషన్ ఇస్తుంటారు. నటిగా నేను చేస్తున్న పాత్రకు రెండు వందల శాతం న్యాయం చేయటానికి ప్రయత్నిస్తాను.

★ నేను ఏదైనా ఈవెంట్స్కి వెళ్లినప్పుడు, నా సినిమా ప్రమోషన్స్లో ఉన్నప్పుడు ఎవరైనా నా క్యారెక్టర్ పేరుతో నన్ను పిలిస్తే నాకెంతో హ్యాపీగా ఉంటుంది. అదే నాకు స్పార్క్ మూమెంట్గా అనిపిస్తుంది.

★ ప్రస్తుతం తమిళంలో ఓ సినిమా షూటింగ్ చేశాను. అది కూడా థ్రిల్లర్ మూవీనే. వసంత్ రవి హీరోగా నటిస్తున్నారు. ఆ డైరెక్టర్ కూడా డెబ్యూ డైరెక్టరే. కచ్చితంగా ఆ సినిమా కూడా అందరినీ మెప్పిస్తుందని భావిస్తున్నాను.

===========================================

## కోటబొమ్మాళి పీఎస్ ప్రేక్షకులకు ఫ్రెష్ ఫీలింగ్ అందిస్తుంది

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. అర్జున ఫల్గుణ ఫేమ్ తేజ మార్ని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా శివాని రాజశేఖర్ మీడియా మిత్రులతో ఈ విధంగా ముచ్చటించారు.

ఈ ప్రాజెక్టులో మీరు ఎలా భాగమయ్యారు ?
'ఆర్టికల్ 15' తమిళ్ రీమేక్ లో నా నటన చూసి తేజ నాకు ఈ కథ చెప్పారు. అందులో ట్రైబల్ అమ్మాయి పాత్ర పోషించాను. ఇందులోనూ అలాంటి తరహా పాత్ర కావడంతో ఆయన నన్ను సంప్రదించారు. నాయట్టు చిత్రానికి రీమేక్ అయినా తెలుగు ప్రేక్షకులకు అర్థమయ్యేలా ఎన్నో మార్పులు చేశారు. షూటింగ్ మొదలయ్యాక సినిమాపై నాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమా కోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడా నేర్చుకున్నా.

ఈ సినిమా ఒరిజినల్ నాయట్టు చూసారా?
ఈ ఆఫర్ వచ్చిన తర్వాత ఒరిజినల్ వెర్షన్ చూశాను. విలేజ్ లో కనిపించే లేడీ పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో నటించాను. మా ఫ్యామిలీలో తాతగారు పోలీస్ కావడం.. అలాగే నాన్నగారు చాలా చిత్రాల్లో పోలీస్ ఆఫీసర్ గా నటించడంతో వారి నుంచి తెలియకుండానే ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ సినిమా విషయంలో నా గెటప్ కోసం నాన్నగారు కూడా కొన్ని సలహాలు సూచనలు చేశారు.

లింగిడి లింగిడి సాంగ్ కి మంచి రెస్పాన్స్ రావడం పట్ల మీరు ఎలా ఫీలవుతున్నారు?
ఈ పాట ఇంత వైరల్ కావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఆర్టిస్ట్ కి తన సినిమా బాగుండాలి.. సినిమాలోని పాటలు సక్సెస్ అవ్వాలని కోరిక ఉంటుంది. నాకు ఈ పాటతో ఆ హ్యాపీనెస్ వచ్చింది. ఈ సాంగ్ వల్ల నాకు మరింత గుర్తింపు వచ్చింది. ఎక్కడికి వెళ్లినా ఈ పాట గురించే మాట్లాడుతున్నారు. అసలు లింగిడి పాట వల్లే కోటబొమ్మాళి సినిమాకు మంచి బజ్ వచ్చింది. ఇంతలా ఈ పాటను జనాల్లోకి తీసుకెళ్లిన మ్యూజిక్ డైరెక్టర్ కి స్పెషల్ థాంక్స్.

ఒరిజినల్ వెర్షన్ లోని పాత్ర మీపై ఎలా ప్రభావితం చేస్తుంది?
ఒరిజినల్ క్యారెక్టర్స్ తో నేను ఎక్కువగా ఇన్వాల్వ్ అవ్వను. సినిమాగా చూసి వదిలేస్తాను అంతే తప్ప వారిని ఫాలో అవ్వను ఎందుకంటే.. ఇమిటేషన్ ఉండకూడదని అనుకుంటా. అయినా ఆ చిత్రానికి ఈ సినిమాకి చాలా తేడా ఉంటుంది. ఒరిజినల్ చూసినవారు కూడా ఈ సినిమాను ఫ్రెష్ గా ఫీల్ అవుతారు. అలా అని ఒరిజినల్ సోల్ కు ఏ మాత్రం తక్కువ ఉండదు.

రీమేక్ చేయడం ఛాలెంజింగ్ కదా..కంపేరిజన్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?
ఈ చిత్రాన్ని మా టీమ్ అంతా ముందు నుంచి రీమేక్ అని నమ్మలేదు. ఆ పాయింట్ తప్ప మిగతా సినిమా అంతా మార్పులు చేశారు.

ఇందులో చేసింది గ్లామరస్ పాత్ర కాకపోయినా ఈ సినిమా మీకు ఎంతవరకు హెల్ప్ అవుతుంది అని భావిస్తున్నారు?
నేను దాని గురించి ఏమీ ఆలోచించలేదు. మనం ఎంత ఆలోచించినా జరగాల్సిందే జరుగుతుందనే విషయం నాకు బాగా అర్థమైంది. చిన్నప్పటినుంచి అమ్మానాన్నను చూసి పెరగడం కూడా మాకు ఒక లెర్నింగ్ ఎక్స్పీరియన్స్. మన చేతిలో ఉన్నది హార్డ్ వర్క్ చేయడమే అని నమ్ముతాం. నచ్చింది చేసుకుంటూ పోవడాన్ని నేను నమ్ముతాను రిజల్ట్, సక్సెస్ వాటంతట అవే వస్తాయి. గ్లామర్ రోల్స్ కమర్షియల్ రోల్స్ కూడా చేయాలని ఉంది. వాటి కోసం వెయిట్ చేస్తున్నా.

కొత్త కథలు వచ్చినప్పుడు అమ్మానాన్నల సలహాలు తీసుకుంటారా?
నా కథల విషయంలో గానీ శివాత్మిక కథల విషయంలో గానీ వాళ్లు జోక్యం చేసుకోరు. మా పై వారికి నమ్మకం ఉంది. వాళ్ళు ఎప్పుడూ మా కథలు వినలేదు. చివరి నిర్ణయం మాకే వదిలేస్తారు.



శ్రీకాంత్ గారు, వరలక్ష్మి శరత్ కుమార్ తో వర్కింగ్ ఎక్స్పీరియన్స్ గురించి చెప్పండి?
శ్రీకాంత్ గారిని చిన్నప్పటి నుంచి చూస్తున్నా. ఆయన మా ఫ్యామిలీ ఫ్రెండ్ గా, డాడీ కి కొలీగ్ మాకు తెలుసు. ఫస్ట్ టైం ఆయనతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్పీరియన్స్. ఆయన చాలా జోవియల్ యాక్టర్. సెట్లో చాలా సరదాగా ఉంటారు. ఆయన దగ్గర నుంచి నేను, రాహుల్ చాలా విషయాలు నేర్చుకున్నాం. దర్శకుడికి గౌరవం ఇవ్వడం, టైం కి సెట్ కి రావడం లాంటివి ఎన్నో విషయాలు ఆయన్ను చూసి నేర్చుకున్నాం. వరలక్ష్మి శరత్ కుమార్ గారి పాత్ర హైలెట్ గా ఉంటుంది.




## డిసెంబర్ 1న ధూత



విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్మెంట్ ప్రై.లి బ్యానర్పై శరత్ మరార్ నిర్మించిన సిరిస్ 'ధూత'. సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో నాగ చైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరు వోతు, ప్రియా భవాని శంకర్, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్‌కు డిసెంబర్1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్‌లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్లు ప్రసారం కానున్నాయి. ముంబై నవంబర్ 15, 2023భారతదేశంలో అందరూ ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఒరిజినల్ సూపర్నేచురల్ సస్పెన్స్-థ్రిల్లర్ ధూత ప్రీమియర్ తేదీని ప్రకటిం చింది. ఈ సిరిస్ కు విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహించారు. నార్త్ స్టార్ ఎంటర్‌టైన్మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించారు. ధూత నాగ చైతన్య అక్కినేని నటిస్తున్న తొలి వెబ్ సిరిస్. ఇందులో సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ సాగర్ పాత్రను పోషిన్నారు. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరి యస్ మరణాల, అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి. ఎనిమిది ఎపిసోడ్‌లో సిరీస్‌లో పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్, ప్రాచీ దేశాయ్ కీలక పాత్రలలో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకోనున్నారు. థ్రిల్లర్ డ్రామా ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రైమ్ వీడి యోలో, ప్రపంచవ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాలులో డిసెంబర్ 1న ప్రసారం కానుంది. ధూత ప్రైమ్ మెంబర్‌షిప్ లేటెస్ట్ ఎడిషన్. ఇండియాలో ప్రైమ్ మెంబర్లు అన్నీ ఒకే మెంబర్‌షిప్‌లో కేవలం సంవత్సరానికి 1499కి సేవింగ్, సౌలభ్యం, వినోదాన్ని పొందుతారు. మా మొదటి లాంగ్-ఫార్మాట్ తెలుగు ఒరిజినల్ 'ధూత'తో రిజినల్ పోర్ట్‌పోలియోను విస్తృతం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. జాతీయ అవార్డు-విజేత దర్శకుడు విక్రమ్ కుమార్ దర్శకత్వంలో ఈ సిరిస్ సూపర్ నేచర్ల్ థ్రిల్లర్‌గా చివరి వరకు ప్రేక్షకులని మంత్రముగ్ధులను చేస్తుంది. నాగ చైతన్య అక్కినేని, పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్, ప్రాచీ దేశాయ్ అత్యుత్తమ తారాగణం ప్రేక్షకులని అలరించనుంది. వారి పెర్ఫార్మెన్స్‌లు కాంప్లెక్స్ లేయర్డ్, అనూహ్య కథనానికి ప్రాణం పోస్తాయి అని హెడ్ అఫ్ ఒరిజినల్స్, ఇండియా సౌత్‌ఈస్ట్ , ప్రైమ్ వీడియో అపర్ణ పురోహిత్ అన్నారు.


# ఎన్టీఆర్ సినిమా..150 రోజుల వర్క్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తారని తెలుస్తుంది. వార్ 2 కోసం జనవరి 2024 నుంచి రెండు నెలలు.. ప్రశాంత్ నీల్ సినిమా కోసం మార్చి నుంచి డేట్స్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. సలార్ 1 రిలీజ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ సినిమా కోసం వర్క్ చేయాల్సి ఉంది. సలార్ 1 రిలీజైన నెక్స్ట్ డే నుంచి ఎన్టీఆర్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలు పెడతారని తెలుస్తుంది. సాధారణంగా నీల్ ఏదైనా సినిమాకు స్క్రిప్ట్ రెడీ చేయాలంటే 5 నెలలు టైం తీసుకుంటారట. 150 రోజుల్లో తను అనుకున్న కథను స్క్రీన్ ప్లేతో సహా సిద్ధం చేసి రెడీ చేస్తారట. సలార్ 1 పూర్తి కాగానే ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో మార్చి నుంచి సెట్స్ మీదకు వెళ్లబోతున్న ఈ సినిమా కోసం డిసెంబర్ నుంచి స్క్రిప్ట్ రాసే ఆలోచనలో ఉన్నారట. ఆల్రెడీ కె.జి.ఎఫ్ 1, 2 తో తన టాలెంట్ చూపించిన ప్రశాంత్ నీల్ సలార్ 1 తో కూడా సత్తా చాటితే ఎన్టీఆర్ సినిమా మీద భారీ హైప్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఆ అంచనాలను అందుకునేలా ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ కోసం అద్భుతమైన కథ రెడీ చేస్తున్నారట. సలార్ 1 తోనే సెన్సేషన్ రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న ప్రశాంత్ నీల్ తారక్ సినిమాతో దాన్ని మించే రికార్డుల మీద కన్నేసినట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్ కూడా నీల్ తో సినిమా చేసేందుకు తనని తాను సిద్ధం చేసుకుంటున్నాడు. కె.జి.ఎఫ్ 1 అండ్ 2 లో గోల్డ్ మైన్స్ బ్యాక్ డ్రాప్ సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ సలార్ లో కోల్ మైన్ కాన్సెప్ట్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. మరి ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ఎలాంటి కథ రెడీ చేస్తున్నాడా అని ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. దేవర సినిమాతో ఎన్టీఆర్ తన దమ్ము చూపించడానికి రెడీ అవుతుండగా నీల్ సినిమాతో నెవర్ బిఫోర్ రికార్డులను సృష్టించాలని ఉత్సాహంగా ఉన్నాడు తారక్. దేవర 2 పార్టులుగా వస్తుండగా వార్ 2 లో కూడా భాగం అవుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమాతో కూడా పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నాడని అర్ధమవుతుంది. సో రాబోయే ఈ సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ ఫెస్టివల్ టైం అనే చెప్పొచ్చు.

# సచిన్ - వినోద్ కాంబ్లే స్ఫూర్తితో గౌతమ్ మీనన్

స్టార్ మేకర్ గౌతమ్ మీనన్ మళ్లీ డైరెక్టర్‌గా యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఆయన తెరకెక్కించిన 'ధృవనక్షత్రం' చిత్రాన్ని ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. వాయిదాల మీద వాయిదా తర్వాత రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ నేపథ్యంలో తాజాగా గౌతమ్



మీనన్ అప్ కమింగ్ ప్రాజెక్ట్ కూడా ప్రకటించారు. క్రికెట్ నేపథ్యంలో ఓ సినిమా తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్‌ని అమితంగా ఇష్టపడే ఇద్దరు స్నేహితుల కథ ఇది. సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లిని స్ఫూర్తిగా తీసుకుని ఆ పాత్రల్ని క్రియేట్ చేస్తా అని అన్నారు. దీంతో ఈ కథకి సచిన్-కాంబ్లి జోడీ క్రికెట్ స్టోరీకి చాలా దగ్గర సంబంధం ఉన్నట్లు తెలుస్తుంది. సచిన్-వినోద్ కాంబ్లి పాత్రల్ని కేవలం స్ఫూర్తిగానే తీసుకుని క్రికెట్ ఇష్టపడే స్నేహితుల కథలా దీన్ని డిజైన్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ లోకి రాని ఇద్దరు స్నేహితులు..అదే అంతర్జాతీయ మ్యాచులు ఆడిన ప్లేయర్స్ స్ఫూర్తి అన్నది ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇది కల్పిత కథ కాదు. బయోపిక్ లా తెరపై ఆవిష్కరించే అవకాశం ఉంది. ఇలాంటి జానర్ లో గౌతమ్ మీనన్ ఇంతవరకూ సినిమాలు చేయలేదు. ఆయన శైలికి భిన్నమైన సినిమా ఇది. ఆయన ఎక్కువగా లవ్ స్టోరీలు తెరకెక్కిస్తుంటారు. ఆ కథల్ని ఎంతో బలంగా చెబుతారు. రియలిస్టిక్‌గా అనిపిస్తాయి. అలాగే ఆయన యాక్షన్ సినిమాలు చేసినా అం దులో అండర్ కరెంట్ గా అద్భుతమైన లవ్ స్టోరీ కూడా కనిపిస్తుంది. మరి ఈ క్రికెట్ స్నేహితుల కథలో లవ్ స్టోరీ అనే ఛాన్స్ తీసుకుంటారా? అన్నది చూడాలి. ప్రస్తుతం గౌతమ్ మీనన్ నటుడిగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇకపై కొన్నాళ్ల పాటు నటనకు దూరంగా ఉండే అవకాశం ఉంది. స్టోరీ సహా సర్వం ఆయనే సిద్ధం చేసుకుంటారు. ఇతర రైటర్లపై ఆధారపడటం అన్నది చాలా రేర్.

# వరల్డ్ కప్‌లో దేవిశ్రీ బాణీల సందడి



ఈసారి వరల్డ్ కప్ మ్యాచ్లలో టీమిండియా సంచలనాలు నమోదు చేస్తోంది. ఎదుట ఉన్నది ఎలాంటి టీమ్ అయినా వన్ సైడ్ గేమ్ ఆడేస్తోంది. భారీ టార్గెట్లు పెడుతోంది. భారీ లక్ష్యాలను సునాయాసంగా ఛేధిస్తోంది. చివరికి నిన్నటి రోజున నువ్వా నేనా? అంటూ హోరాహోరీగా సాగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్ లో న్యూజిలాండ్ పై అద్భుత విజయం సాధించింది. తుదికంటా ఉత్కంఠగా సాగిన పోరులో భారత్ గ్రేట్ కంబ్యాక్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే ఈసారి వరల్డ్ కప్ 2023 ఆద్యంతం రెండు తెలుగు పాటలు ఉర్రూతలూగించాయి. ఆడిటోరియంలోని ఆడియెన్స్ గ్యాలరీలో సందడి చేస్తున్న వారిలో కొన్ని బ్యాండ్‌లు అదే పనిగా మోత మోగిస్తున్నాయి. డ్రమ్స్ వాయిస్తూ బోలెడంత సందడి వాతావరణం నెలకొంటోంది. ప్రపంచకప్ మ్యాచ్‌లలో సెమీఫైనల్స్ లో హిందీ పాటలతో డీజేలు వినిపించినా కానీ, గత మ్యాచ్‌లలో మాత్రం తెలుగు సినిమా పాటలు ఊ అంటావా ఊఊ అంటావా? .. సామీ సామీ .. బాగానే మోగాయి. ఇవి రెండూ పుష్ప సినిమాలోని పాటలు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ -రష్మిక మందన జంటగా నటించిన పుష్ప చిత్రం నుంచి సామీ సామీ పాట ఎంత పెద్ద చార్ట్ బస్టరో తెలిసిందే. ఈ పాటలో నాయకానాయికల ఆహార్యం ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా దేవీశ్రీ ప్రసాద్ బాణీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇదే సినిమా నుంచి ఊ అంటావా పాట అప్పట్లో ఒక ఊపు ఊపింది. మళ్లీ వరల్డ్ కప్ లోను ఇది మోగింది. దేవీశ్రీ రాకింగ్ మ్యూజిక్ కి తగ్గట్టుగా, సమంత స్టెప్పులు పెద్ద తెరపై ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఇదే ట్యూన్ పలుమార్లు వరల్డ్ కప్ లీగ్ దశ మ్యాచ్ లలో వినిపించింది. టీమిండియా ఆటగాళ్లు బౌండరీలు తరలిస్తుంటే గత మ్యాచ్‌లలో 'ఊ అంటావా..' గీతాన్ని డీజేగా వినిపించిన సందర్భాలున్నాయి. అయితే సెమీ ఫైనల్ మ్యాచ్ లో మాత్రం ఇటీవల విజయం సాధించిన హిందీ సినిమాల ట్యూన్లు వినిపించాయి.

సూర్య చిత్ర



# బాలీవుడ్ మేకర్స్ టాలీవుడ్‌కి దిగిరారా

దక్షిణాదిన అన్నిపరిశ్రమల దర్శక-నటులు దాదావు టాలీవుడ్‌లో సేవలందిస్తున్నారు. తెలుగు పరిశ్రమ పాన్ ఇండియా క్రేజ్ నేపథ్యంలో ఇప్పుడంతా తెలుగు లో ఛాన్సు వస్తుందా? అని ఆసక్తిగా ఎదురు చూస్తు న్నారు. మొన్నటి వరకూ హైదరాబాద్ కి ప్రచారానికి రాని కొంత మంది కోలీవుడ్ హీరోలు కూడా ఇప్పుడు తెలుగు దర్శకులు ఛాన్స్ ఎప్పుడు ఇస్తారా? అని ఎదురు చూస్తున్నారు. దాదావు సౌత్ మేకర్స్ అంతా తెలుగు సినిమాల్లో పనిచేస్తున్నారు. మరి బాలీవుడ్ మేకర్స్ టాలీవుడ్ కి దిగిరారా? అంటే అందుకు కూడా సమయం దగ్గర్లోనే ఉంది. ఇప్పటికే తెలుగు హీరోల్ని ఎలాగైనా హిందీ సినిమాల్లో భాగం చేసి మార్కెట్ చేసుకోవాలని బాలీవుడ్ హీరోలు చూస్తోన్న సంగతి తెలిసిందే. అవసరమైతే తెలుగు సినిమాలు చేసి వాళ్లతో సాన్నిహిత్యాన్ని పెంచుకో వాలని చూస్తున్న హీరోలున్నారు. అమీర్ ఖాన్..షారుక్ ఖాన్...సల్మాన్ ఖాన్ నటులకు రాజమౌళి లాంటి డైరెక్టర్ అవకాశం ఇవ్వాలే గానీ సినిమా చేయడానికి సిద్దమే. రాజమౌళికి బాలీవుడ్ అవకాశాలిచ్చినా ఆయన మాతృభాషపై మమకారంతో ఇక్కడే సినిమాలు చేస్తున్నారు. బాలీవుడ్ హీరోల్నే ఇక్కడికి రప్పిస్తున్నారు. మన హీరోలు కూడా బాలీవుడ్ మేకర్స్‌ని టాలీవుడ్‌కి రప్పించడానికి ఇంకెంతో సమయం లేదు. రామ్ చరణ్.. తారక్..ప్రభాస్ లాంటి స్టార్ హీరోలు హాలీవుడ్ లోనే పరిచయయ్యారు. చరణ్..తారక్ కి అక్కడ నుంచి పిలుపొస్తుంది. ప్రభాస్ లాంటి మేకర్ బాలీవుడ్ దర్శకులతోనూ పనిచేసాడు. అయితే ఫస్ట్ క్లాస్ డైరెక్టర్లు మాత్రం తెలుగు సినిమాలు చేసింది లేదు. తెలుగు హీరోల్ని డైరెక్ట్ చేయాలని మనసులో కోరిక ఉన్నా! దిగిరాలేకపోతున్నారు. అయితే ఆ కోరికను ఇంకెంతో కాలం దాచి పెట్టలేరు. ఇప్పటికే భారతీయ చలన చిత్ర పరిశ్రమలో నెంబర్ వన్ ఇండస్ట్రీగా బాలీవుడ్ ని పక్కకు నెట్టి టాలీవుడ్ నిలిచింది. 2024 లోనైనా తిరిగి తమ స్థానం దక్కించుకోవాలని బాలీవుడ్ ప్రయత్నిస్తుంది. కానీ రాజమౌళి.. ఎ్రశాంత్ నీల్ లాంటి అసాధారణ మేకర్స్ రేసులో ఉన్నంత కాలం సన్నివేశం పోటాపోటీగానే ఉంటుంది.






# అట్లీ భారీ మల్టీస్టారర్



జవాన్ హిట్‌తో షారుక్-అట్లీ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. షారుక్ స్టార్ డమ్..అట్లీ మాస్ అప్పిరియన్స్ తో 700 కోట్ల వసూళ్లని సునాయాసంగా కొల్లగొట్టింది. దీంతో షారుక్ మళ్లీ అట్లీతో సినిమా ఎప్పుడు చేద్దామా? అని చూస్తున్నాడు అని అంతా అనుకుంటున్నారు. కానీ అట్లీతో మరో సినిమా చేయాలని జవాన్ సెట్స్‌లో డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా షారుక్-తలపతి విజయ్‌తో అట్లీ భారీ మల్టీస్టారర్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఆ కథ పనుల్లోనే బిజీగా ఉన్నట్లు ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసాడు. వాస్తవానికి ఈ కాంబినేషన్‌లో సినిమా ఉంటుందని చాలా రోజులగా వార్తలొస్తున్నాయి. కానీ ఇంత కాలం అన్ని విని మౌనంగా ఉన్న అట్లీ మాత్రం ఇక ఆ మౌనాన్ని అదుపు చేయలేక ఓపెన్ అయ్యాడు. 'చెన్నైలో జిందా బందా పాట చిత్రీకరిస్తున్న సమయంలో విజయ్ అన్నని మా పార్టీకి ఆహ్వానించాను. ఆ సమయంలో షారుక్.. విజయ్ కలిసి చాలా సేపు మాట్లాడుకున్నారు. అప్పుడే నువ్వు ఇద్దరు హీరోలతో ఏదైనా సినిమా చేయాలనుకుంటే చెప్పు మేము ఇద్దరం చేస్తాం అని షారుక్ అన్నారు. విజయ్ అన్న కూడా దానికి ఒప్పుకున్నారు. దీంతో నా ఆనందానికి అవదుల్లేవ్. ఇద్దరు స్టార్ హీరోల్ని ఒకే ఫ్రేమ్ లో చూపించే అవకాశం నాకు దక్కిందని ఆసమయంలో మనసులో చాలా సంతోష పడ్డాను. అందుకే ఆలస్యం చేయకూడదని కథ పనులు కూడా మొదలు పెట్టాను. ఇద్దరి ఇమేజ్ కి తగ్గట్టు కథ ఉండేలా కసరత్తులు చేస్తున్నా. బహుశా నేను చేయబోయే తదుపరి సినిమా ఇదే అవుతుంది' అని అట్లీ సర్ ప్రైజ్ చేసాడు. ఇది నిజంగా ఊహించనిది. ఇద్దరితో మల్టీస్టారర్ అని ప్రకటన ఇచ్చిన ఇప్పుడప్పుడే జరిగేది కాదనుకుంటాం. కానీ అట్లీ మాత్రం ఆలస్యం అమృాతం విషం అన్న చందంగా షారుక్-విజయ్ రెడీ అనడంతో కథ పనుల్లో నిమగ్నమయ్యాడు.

# ప్రభాస్ మారుతి అంత ఖర్చా

ప్రభాస్.. మారుతి నిజంగా అంత ఖర్చు పెట్టిస్తున్నాడా? బాహుబలి తర్వాత ప్రభాస్ సినిమాలో బడ్జెట్ అన్నీ కూడా ఊహించని స్థాయికి పెరిగిపోతున్నాయి. అయితే మధ్యలో మాత్రం ప్రభాస్ తప్పకుండా తక్కువ బడ్జెట్ తో ఏదైనా సినిమా చేయాలని ఆలోచనతో వెళ్ళాడు. సాహో తర్వాత కూడా మళ్లీ బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలే ఎక్కువగా రావడంతో ఆ ఛాన్స్ వదులుకోలేకపోయాడు. ఇక ఫైనల్ గా మారుతితో కథ సెట్ కావడంతో వీలైనంతవరకు ఆ సినిమాను 80 కోట్ల బడ్జెట్ తోనే రూపొందించాలని అనుకున్నారు. మారుతి తక్కువ బడ్జెట్ లో పర్ఫెక్ట్ కంటెంట్ ఇస్తాడు అని ప్రభాస్ కూడా నమ్మాడు. ఇక పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఈ ప్రాజెక్టు రూపొందుతున్న విషయం తెలిసిందే. కేవలం ప్రభాస్ రెమ్యునరేషన్ మాత్రమే ఎక్కువ అయినట్లు తెలుస్తోంది. ఇక సినిమా మిగతా బడ్జెట్ మాత్రం 100 కోట్లు లోపే ఉండేలా కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. కానీ సెట్స్ పైకి వెళ్ళిన తర్వాత ఈ సినిమా బడ్జెట్ కూడా అమాంతం పెరిగిపోయిందట. దర్శకుడు మారుతి మంచి అవుట్ ఫుట్ ఇవ్వడానికి నిర్మాతలతో మాట్లాడే బడ్జెట్ పెంచినట్లుగా తెలుస్తోంది. కేవలం వీఎఫ్ఎక్స్ వర్క్ కోసమే 100 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని లేటెస్ట్ గా కొన్ని వాసిప్స్ అయితే ఇండస్ట్రీలో వైరల్ అవుతున్నాయి. కొందరైతే ఆ లెక్క 250 కోట్లు వరకు వెళ్లిందని కూడా చెబుతున్నారు. ఇక ప్రభాస్ మాత్రం తక్కువ బడ్జెట్ లో సినిమా చేయాలి అనుకున్న ప్రతిసారి కూడా అది వర్కౌట్ కావడం లేదు. ఇక మారుతి దర్శకత్వంలో చేస్తున్న ప్రాజెక్టు బడ్జెట్ అయితే మొత్తంగా 250 కోట్ల ఖర్చు అయ్యే అవకాశం కూడా ఉందట. ప్రభాస్ కు ఎలాగూ బలమైన మార్కెట్ ఉంది కాబట్టి సినిమా బిజినెస్ లో పెద్దగా ఎఫెక్ట్ ఏమి పడదు. ప్రమోషన్ కంటెంట్ క్లిక్కయితే సినిమా విడుదలకు ముందే లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ప్రభాస్ ఈ సినిమాను వచ్చే ఏడాది విడుదల చేసే అవకాశం అయితే లేదు. ప్రస్తుతం కల్కి సినిమా షూటింగ్లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాజెక్టు 2025 సంక్రాంతికి రావచ్చు. ఇక మారుతి డైరెక్ట్ చేస్తున్న సినిమా అదే ఏడాది సమ్మర్ తర్వాత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.





సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 17 నవంబర్ 2023

# కోడలి కూతురి మధ్య ఫికర్

బాలీవుడ్ లెజెండరీ హీరో కోడలికి, కుమార్తెకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఆ ఇద్దరూ ఒకరికొకరు ఎదురుపడితే అది దేనికైనా దారి తీయొచ్చు. అందుకే ఆ ఇద్దరూ ఉద్ధేశపూర్వకంగా ఎదురుపడే ఛాన్సే లేదు. ఆ ఇద్దరి మధ్యా ఎడమొహం పెడమొహం వ్యవహారం హిందీ మీడియాలో నిరంతరం చర్చనీయాంశంగా మారుతూనే ఉంది. ఇప్పుడు దీపావళి పండుగ రోజున ఆ ఇద్దరూ ఒకరికొకరు దూరంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. కూతురు అమ్మగారి ఇంట్లో దీపావళి వేడుకల కోసం అడుగుపెడితే, కోడలు ఇల్లు విడిచి దూరంగా ఎక్కడికో వెళ్లారు. అత్త మామలతో దీపావళిలో పాల్గొనలేదు. యాధృఎచ్ఛికంగానో లేక ఉద్ధేశపూర్వకంగానో కోడలు పిల్ల ఇలా దీపావళికి స్కిప్ కొట్టడంపై రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి. ఆమె ఇటు రాగానే ఈమె అటెళ్లింది అంటూ ముంబై మీడియాలో గుసగుసలు వేడెక్కించేస్తున్నాయ్. ఈ మొత్తం ఎపిసోడ్ లో లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్. అతడి కుమార్తె శ్వేతాబచ్చన్ నందా, కోడలు ఐశ్వర్యారాయ్ నడుమ పొసగడం లేదని హిందీ మీడియాలో చాలా కాలంగా గుసగుసలు ఉన్నాయి. ఇప్పుడు ఐశ్వర్యారాయ్ తన కుమార్తె సహా తన ఇంటికి దూరంగానే దీపావళిని జరుపుకోవడంపై ఆసక్తికర చర్చ సాగుతోంది. దీపావళి రోజున కూతురు ఆరాధ్య బచ్చన్తో కలిసి ఐశ్వర్యరాయ్ ముంబై నుంచి దూరంగా వెళ్లారు. ఐష్ తన కుమార్తెతో కలిసి ఆదివారం ఉదయం ముంబై విమానాశ్రయంలో కనిపించింది. బచ్చన్ కుటుంబం దీపావళి పార్టీకి రెడీ అవుతున్న కొన్ని గంటల ముందు ముంబైని వదిలి బయలుదేరడం కనిపించింది. ఐష్ ఎక్కడికి వెళుతున్నారో ఎవరికీ తెలీదు. మీడియా ఫోటోగ్రాఫర్లు షేర్ చేసిన వీడియోలో ఐశ్వర్య నలువు రంగు చొక్కా - ప్యాంటు ధరించి కనిపించగా, ఆరాధ్య ఎరువు రంగు దుస్తులు ధరించింది. వీరిద్దరూ కెమెరాలకు పోజు ఇవ్వలేదు కానీ వారు విమానాశ్రయంలోకి ప్రవేశించే ముందు ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసారు. ఎయిర్పోర్ట్లో ఐశ్వర్య కనిపించిన కొన్ని గంటల తర్వాత అదే ఫోటోగ్రాఫర్లు అమితాబ్ బచ్చన్ - శ్వేతా బచ్చన్లను కలిసి ఫోటోలు తీసారు. బచ్చన్ ఇంటి వెలుపల తండ్రి-కుమార్తె ద్వయం కనిపించింది. ఒక ఫోటోగ్రాఫర్ షేర్ చేసిన వీడియోలో అమితాబ్- శ్వేత వారి నుదిటిపై తిలకంతో కనిపించారు. అమితాబ్ పూర్తిగా వైట్ అండ్ వైట్ లో ఉండగా, శ్వేత నీలం రంగు దుస్తులను ధరించి కనిపించింది. బచ్చన్ ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత వారిద్దరూ మీడియాతో ఇంటరాక్ట్ కాలేదు. దీపావళి సందర్భంగా కూడా బిగ్ బి ముంబైలోని తన ఇంటి వెలుపల గుమిగూడిన అభిమానులను కలిశారు. తన బ్లాగ్లో ఫ్యాన్స్ తో మీట్ అండ్ గ్రీట్ నుండి ఫోటోలను షేర్ చేసారు. ఫోటోలలో అమితాబ్ ఆహ్లాదంగా కనిపించారు. పండుగ వేళ కూడా అమితాబ్ని చూడటానికి వందలాది మంది అమితాబ్ ఇంటి వెలుపల గుమిగూడారు. అతడు వారిని చిరునవ్వుతో పలకరిస్తూ వారి ప్రేమ అభిమానాలను తిరిగి పొందాడు. బచ్చన్ కుటుంబ సభ్యులు ఇటీవల రకరకాల కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. అమితాబ్ రజనీకాంత్తో తలైవర్ 170 షూటింగ్లో బిజీగా ఉండగా, పొన్నియన్ సెల్వన్ 2 తర్వాత ఐశ్వర్యరాయ్ నటన నుండి విరామం తీసుకుంటోంది. శ్వేత తన కొడుకు, అగస్త్య నందా తొలి చిత్రం 'ది ఆర్చీస్' ప్రచారంతో, అభిషేక్ బచ్చన్ తన తదుపరి ప్రాజెక్ట్ షూట్ షెడ్యూల్లో బిజీగా ఉన్నారు. అభిషేక్ దీపావళిని మిస్సవ్వడమే గాక, గత నెలలో అమితాబ్ పుట్టినరోజు వేడుకలకు కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది.



# షారూఖ్- రణవీర్‌తో కరణ్



బాలీవుడ్ ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ ఇంతకుముందు చేయని కొత్త ఆలోచనలు చేస్తున్నారు. ఇకపై అతడు భారీ యాక్షన్ సినిమాలు తీయాలనుకుంటున్నారు. ట్రెండ్ని అనుసరించాలనుకుంటున్నారు. మునుపెన్నడూ చూడని భారీ యాక్షన్ చిత్రాలతో అదరగొట్టాలని ప్లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ సినిమాల ఫిలింమేకర్ మైండ్ సెట్ మారిందంటూ ఇప్పుడు ముంబై మీడియాలో బలమైన టాక్ వినిపిస్తోంది. తదుపరి కరణ్ తెరకెక్కించనున్న రెండు భారీ చిత్రాలకు ఇప్పటికే స్టార్లను కూడా ఎంపిక చేసాడు. ఒక సినిమాలో షారూఖ్ ఖాన్ - రణ్ వీర్ లాంటి భారీ తారాగణం ఉంటుంది. మరో సినిమాలో ఆలియా భట్- కరీనా కపూర్ లాంటి క్రేజీ నాయికలను ఎంపిక చేసాడు. వీళ్లతో అద్భుతాలు చేయాలనేది కరణ్ ప్లాన్. రొటీన్ గా కాకుండా కొంత వైవిధ్యం ఉన్న భారీ యాక్షన్ చిత్రాలను చేయాలనేది అతడి ప్లాన్ అని కూడా హిందీ మీడియా కథనాలు ప్రచురిస్తోంది. ముఖ్యంగా ఖాన్-రణ్ వీర్ లను 'ఇంతకు ముందు చూడని' యాక్షన్ ఫిల్మ్లో చూసే వీలుందన్న కథనాలు వస్తున్నాయి. కరణ్ జోహార్ 2017 చిత్రం 'ఏ దిల్ హై ముష్కిల్'లో అతిధి పాత్ర పోషించిన షారూఖ్ తో ఇప్పుడు మరో భారీ ప్రయత్నం చేస్తున్నాడు. ఈ కలయికలో మై నేమ్ ఈజ్ ఖాన్ తర్వాత మళ్లీ భారీ విజయం కోసం ప్రయత్నమిదని కూడా టాక్ వినిపిస్తోంది. కరణ్ జోహార్ మొదటి సారి పూర్తి స్థాయి యాక్షన్ చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడు. ఖాన్ కి ఇది యూనిక్ గా నిలుస్తుందని కూడా టాక్ వినిపిస్తోంది. ఒక సోర్స్ ప్రకారం.. "కరణ్ ఇంతకు ముందు పూర్తి యాక్షన్ చిత్రానికి దర్శకత్వం వహించలేదు. అతడు తన మొదటి పూర్తి యాక్షన్ చిత్రాన్ని షారుఖ్ ఖాన్తో తీయాలనుకుంటున్నాడు" అయితే కరణ్ రాంగ్ టైమ్ లో ఇలా ఆలోచిస్తున్నాడని అనుకోవాలా? ఇటీవలి కాలంలో యాక్షన్ సినిమాలు కొత్తేమీ కాదు. షారూఖ్ అభిమానులు ఇంతకు ముందు తనని ఆ ఫార్మాట్ లో చూసారు. కాబట్టి కరణ్ అంతకంటే కొత్తగా ఏం చూపిస్తారన్నది కూడా ఆలోచించాలి. కరీనా- అలియాతో మూవీ? కాఫీ విత్ కరణ్ సీజన్ 8లో ఎప్పుడు కరీనా - అలియాలు కలిసి నటిస్తారు? అని ప్రశ్నించగా ఆలియా స్పందిస్తూ.. అవును.. కరణ్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు అని అన్నారు. ఇంతకు ముందు అలియా- కరీనా కలిసి ఉన్న ఫోటోలను ఇన్స్టాగ్రామ్లో షేర్ చేస్తూ "ఈ తారాగణంతో మాకు సినిమా కావాలి" అని కరణ్ వ్యాఖ్యానించారు. అందుకే ఇప్పుడు ఈ కలయికలో కూడా కరణ్ ఒక సినిమాని ప్లాన్ చేస్తున్నారని భావిస్తున్నారు.



















అన్వేషి

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



శిల్పా మంజునాథ్